జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
సోమవారం 8, డిసెంబర్ 2025
www.prajajyothinews.com
పేజీలు :10

## రెపటి నుంచి తెలంగాణ రైజింగ్

# గ్లోబల్ సమ్మిట్

-రెండ్రోజుల సదస్సుకు దేశ, విదేశీ ప్రతినిధులు రాక

.-సమ్మిట్ లో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ తల్లి విగ్రహం



2లో..




## ప్రపంచ దేశాలతో పోటీ పడే విధంగా

# తెలంగాణ అభివృద్ధి

**-భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన**

**- బీసీ సంక్షేమ శాఖ రవాణ శాఖ మంత్రి పొన్నపొన్నం ప్రభాకర్**

మహేశ్వరం,డిసెంబర్ 07,,(ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలిం చారు. ఈ సందర్భ గ డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్, లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచన చేసారు. అనంతరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీ లో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బేన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి

వివరాలు4లో..

## అధికార పార్టీ సర్పంచులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

- పాలమాకులలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థికి

# అరుదైన గౌరవం...

వివరాలు 7లో..





## ఎన్నికల నియమావళికి కట్టుబడి ఖర్చు చేయాలి

తలకొండపల్లి డిసెంబరు07 (ప్రజాజ్యోతి): ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు రోజువారీ ఖర్చులను తప్పనిసరిగా ఆడిట్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల నియమ,నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సర్పంచ్ అభ్యర్థులు రూ. 1లక్ష 50వేలు లోపు అలాగే

## హయత్ నగర్ డివిజన్ లో పర్యటించిన చెన్నగోని



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)** హయత్ నగర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చెన్నగొని శ్రీధర్ గౌడ్ మార్నింగ్ వాకింగ్ లో భాగంగా పార్టీ శ్రేణులతో కలిసి హయత్ నగర్ డివిజన్లో పర్యటించారు. ఈ సందర్భంగా వారు కాసు బాగ్ కాలనీవాసుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హయత్ నగర్ డివిజన్ లో సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అనే చందంగా ఉన్నాయని,చిన్న చిన్న సమస్యలు కూడా పరిష్కరించడంలో జిహెచ్ఎంసి అధికారులు విఫలం అయ్యారని ఆరోపించారు. కాలనీలో నెలకొన్న సమస్యలను చూస్తుంటే అసలు జిహెచ్ఎంసి వ్యవస్థ అనేది ఒకటి ఉందా అని అనుమానం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం బాలు యాదవ్,ప్రసన్న కుమార్,గంగని నగేష్,చంటి, కర్ణాకర్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## ముడిమ్యాల గ్రామాభివృద్ధికి పాటుపడతా

**- కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించండి**

**- ముడిమ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఊరడి వెంకటేష్**





**చేవెళ్ల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** ముడిమ్యాల గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు పాటుపడతానని ముడిమ్యాల గ్రామ సర్పంచ్ అభ్యర్థి ఊరడి వెంకటేష్ అన్నారు. ఆదివారం చేవెళ్ల మండలం ముడిమ్యాల గ్రామంలో ఎన్నికల ప్రచారం జోరుగా నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి అమ్మ మీ అమూల్యమైన ఓటు కత్తెర గుర్తుకు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధికి పాటుపడతానని అన్నారు. గ్రామపంచాయతీ అభివృద్ధి ధ్యేయంగా సేవకుడిగా పని చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధికి కట్టుబడి ఉంటానని సర్పంచ్ గా ఆశీం-ర్వదించాలన్నారు. ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను పరిష్కరిస్తానన్నారు. కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు.

## పెద్ద మంగళారం గ్రామానికి చెందిన వ్యక్తి అదృశ్యం




**మొయినాబాద్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి )** ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెద్ద మంగళారం గ్రామానికి చెందిన మందడి రవీందర్ రెడ్డి (36) వృతి రీత్యా ఎలక్ట్రికల్ ట్రాక్టర్ నడుపుతూ జీవ నం కొనసాగిస్తున్నాడు. ఈనెల 6 వ తేదీన మధ్యాహ్నం మూడు గంటల సమయంలో పనికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదు. తన భర్త ఫోన్కు కాల్ చేయగా ఫోన్ స్విచ్ ఆఫ్ వచ్చింది. ఆయన స్నేహితులను అడగగా ఇంటికి వెళ్తానని చెప్పి బయలుదేరినట్లు తెలిపారు. దీంతో అన్ని ప్రదేశాల్లో తన భర్త ఆచూకీ కోసం వెతికిన ఆచూకీ లభించలేదని ఫిర్యాదులో పేర్కొంది. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# ఉత్తమ నిర్ణయాలతో మన విధిని మనమే రూపొందించుకోవాలి..దీది కృష్ణకుమారి

**- కార్యక్రమంలో మాట్లాడుతున్న దీది కృష్ణకుమారి.**

**- కార్యక్రమం లో పాల్గొన వ్యాపారస్తులు,ఉదోగులు, మహిళలు**





**బోయినపల్లి, డిసెంబర్ 7. (ప్రజా జ్యోతి):** మన విధిని మనమే రూపొందించుకోడానికి సరైన నిర్ణయాలు తీసుకోవాలని ప్రపంచ మానవతావాది,ఆధ్యాత్మిక నాయకురాలు సాధు వాస్వానీ మిషన్ గ్లోబల్ అధిపతి దీదీ కృష్ణకుమారి పేర్కొన్నారు. ఆదివారం హైదరాబాద్ను సందర్శించిన నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల సాధు వాస్వానీ మిషన్,సాధు వాస్వానీ విద్యాలయాలు సంయుక్తంగా ఆదివారం సికింద్రాబాద్ సిక్ విలేజ్లోని ఇంపీరియల్ గార్డెన్స్లో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు.. ఆద్యంతం ఆలోచనలకు దారి తీసే మన గమ్యం ముందే రాయబడింది కాదని,మనమే ప్రతిరోజు మనం తీసుకునే నిర్ణయాలతో దాన్ని నిర్మించుకుంటామని తెలిపారు. ప్రతి చిన్న నిర్ణయం మన భవిష్యత్తు తీరును నిర్ణయిస్తుందని స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో ఒక లైక్ రాకపోయినందుకు కలిగే బాధ నుండి,ఒక కార్యక్రమానికి హాజరు కావాలా వద్దా అన్న నిర్ణయం వరకు జీవితం ఎప్పటికప్పుడు మన చేతుల్లోకి ఎన్నో ఎంపికలను అప్పగిస్తూనే ఉంటుందన్నారు. అంతేకాకుండా మన పరిస్థితులు మనల్ని నడపవని,మనమే స్టీరింగ్ పట్టుకుంటే జీవితాన్ని నడిపించగలుగుతాం అని గుర్తుచేశారు. మన ఆలోచనలను క్రమంగా సంరక్షించుకోవడం,నేటి జీవన శైలిలో ఇతరులతో పోల్చుకోవడం,మన వద్ద లేనిదాన్ని కావాలనుకోవడం సహజమైపోయిందన్నారు. మనపై వచ్చే ఆరోపణలపై దృష్టి పెట్టకుండా,మనకు ఉన్న సన్నిహుతల ఆశీర్వాదాలపై కృతజ్ఞత వ్యక్తం చేసే భావనను పెంపొందించుకోవాలని ఆమె సూచించారు. ప్రతి ఆలోచన మన భవిష్యత్తుకు విత్తనమవుతుందని అన్నారు. సమయాన్ని,అంతర్గత శక్తిని విలువైనదిగా భావించడం. ప్రతి రోజు మన జీవితం చిన్న నౌక లాంటిదని,దానిలో ఏది పడితే అది పోస్తే అది మునిగిపోతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్,తెలంగాణ సాధు వాస్వానీ మిషన్ ట్రస్టీలు డాక్టర్ హరీష్ మిర్చందాని,హీరా రూపానీ , హరి సాధ్వని,తరుణ్ దహిర్వేద్వాని తదితరులు పాల్గొన్నారు.

# అధికార పార్టీ సర్పంచులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి

**-రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**- పాలమాకులలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** అధికార పార్టీ సర్పంచులను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి చెందుతుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పాలమాకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి రవి నాయక్ మద్దతుగా గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేసిందని, గ్రామాలు అభివృద్ధి చెందితేనే పట్టణాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. రాష్ట్రంలోని ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందించే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ వెంటనే ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత సౌకర్యం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు, రేషన్ కార్డు ప్రతి ఒక్కరికి అందించడం జరుగుతుందన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి సన్నబియ్యాన్ని అందించిన ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి దక్కింది అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో అధికారంలో ఉన్న పార్టీకి చెందిన సర్పంచ్లను గెలిపిస్తే గ్రామాలు మరింత అభివృద్ధి చెందుతాయన్నారు. ఇతర పార్టీ నాయకులు కల్లబొల్లి మాటలు చెప్పి కాలయాపన చేస్తారని వారి మాటలు నమ్మి ప్రజలు మోసపోతున్నారు. ప్రజల గురించి ఆలోచించే ప్రభుత్వానికి ప్రజలు ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జడ్పిటిసి నీరటీ తన్విరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మారెడ్డి, పిఎస్ఎస్ చైర్మన్లు శ్రవణ్ గౌడ్, దవణాకర్ గౌడ్, నాయకులు నీరటి రాజు ముదిరాజ్, గుడాల కృష్ణ గౌడ్, ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలం, శ్రీకాంత్ గౌడ్, ఉమ్లా నాయక్, మురళి గౌడ్, రాజు, జహంగీర్, జమీల్, శ్రీనివాసరెడ్డి, ఆంజనేయులు, గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఇంద్ర పార్క్ ధర్మ చక్ లో మహా ధర్నా

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ రెండేళ్ల ప్రజా వంచక పాలనపై నిరసనగా ఇంద్ర పార్క్ ధర్మచక్ వద్ద నిర్వహించే బోయ మహా ధర్నా కార్యక్రమానికి మియాపూర్ డివిజన్ అధ్యక్షుడు ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో తరలి వెల్లిన మియాపూర్ ఆర్ బి ఆర్ కాంప్లెక్స్ నండి బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షులు రాచమల్ల నాగేశ్వర్ గౌడ్ జిల్లా సెక్రెటరీ మాణిక్యరావు జిల్లా ఎస్సీ మోర్చా విజయేందర్ పార్టీ సీనియర్ నాయకులు రాఘవేంద్రరావు ఆకుల మహేష్ గుండె గణేష్ ముదిరాజ్, శివారెడ్డి కుమారస్వామి పారానంది నాగులు పట్టాభిరామ్ రామకృష్ణారెడ్డి రెడ్డమ్మ ప్రభాకర్ డి నాగేశ్వరరావు డి ప్రసాద్ చోటురామ్ అనిల్ మహేష్ యాదవ్ వెంకట్ డివిజన్ ఉపాధ్యక్షులు అంజయ్య కొంచెం శివరాజ్ మన్నె సురేష్ డివిజన్ ప్రధాన కార్యదర్శిలు జాజి రావు శీను కోడెల ప్రసాద్, బీజేవైఎం అధ్యక్షులు ఆకుల మన్యం ఎస్సీ మోర్చా అధ్యక్షులు బసవ శివ మైనార్టీ అధ్యక్షుడు రూరా సింగ్ మహిళా అధ్యక్షురాలు మాధురి,డివిజన్ నాయకులు ముఖేష్ గౌడ్ డేవిడ్ ఏసుబాబు అప్పారావు ప్రసన్న జాజీరావు రాము హరి అభి సోను రాహుల్ వినోద్ బబ్బులు పవన్ సునీల్ రోహిత్ దుర్గ వెంకట్ చందు,శక్తి కేంద్రం ఇన్చార్జులు, బూత్ అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# తుమ్మలూరు గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా

**-గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అండగా ఉంటా**
**-సర్పంచ్ అభ్యర్థి నామని లక్ష్మి శివకుమార్ భారీ ర్యాలీ**
**-ర్యాలీకి మద్దతుగా కదం తొక్కిన ఊరు వాడ తుమ్మలూరు గ్రామ ప్రజలు**



**మహేశ్వరం డిసెంబర్ 07,(ప్రజా జ్యోతి)** గ్రామ ప్రజలకు ఎలాంటి కష్టం రాకుండా అండగా ఉంటానని తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థి నామని లక్ష్మి శివకుమార్ అన్నారు. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుమ్మలూరు గ్రామంలో స్థానిక ఎన్నికల్లో భాగంగా తుమ్మలూరు గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా నామని లక్ష్మీ శివ కుమార్ బరిలో ఉన్నారు. బిఆర్ఎస్ పార్టీ తరఫున బరిలో దిగారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి నామని లక్ష్మీ శివకుమార్ తుమ్మలూరు గ్రామంలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలను ఆప్యాయతంగా సర్పంచ్ అభ్యర్థి నామని లక్ష్మి శివకుమార్ అమ్మ బాగున్నావా అంటూ పలకరిస్తూ రెండు చేతులెత్తి నమస్కారం పెడుతూ గ్రామ సర్పంచిగా పోటీ చేస్తున్నాను మీ కష్టం నా కష్టంగా భావించి మీకు ఎలాంటి కష్టం రాకుండా కొండగా ఉంటానని గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కారానికి అవతు కృషిచేసి గ్రామంలో ఎలాంటి సమస్య లేకుండా పరిష్కారం చేస్తానని ప్రజలకు మాట ఇస్తూ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో తుమ్మలూరు గ్రామ ప్రజలు గ్రామంలో ఉన్న మహిళలు పిల్లలు పెద్దలు ప్రతి ఒక్కరూ కదం తొక్కుతూ నామని లక్ష్మి శివకుమార్ కు అండగా ఉంటామంటూ





ప్రజలు భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొని మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, ఎంపీటీసీ నరసింహ యాదవ్, మాజీ సర్పంచ్ యాదమ్మ, మాజీ ఉపసర్పంచ్ గంట వెంకట్ రెడ్డి, శ్రీహరి, గోవర్ధన్ చారి ,గోవర్ధన్ చారి దర్శన్ గౌడ్, రాజమోని రాజు, తులసి రెడ్డి, రాజమోని శ్రీను,ఎస్సి సెల్ అధ్యక్షుడు జంగయ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యం

**-శంషాబాద్ మాజీ జడ్పిటిసి నీరటి తన్విరాజ్**
**- మదన్ పల్లి పాత తండాలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన మాజీ జడ్పిటిసి నీరటీ తన్విరాజ్,మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ సుష్మారెడ్డి**

**రాజేంద్రనగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వం తోనే సాధ్యమని శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటీ తన్విరాజ్ అన్నారు.
సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి పాత తండాలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి నీలం మోహన్ నాయక్ మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్, శంషాబాద్ మున్సిపల్ మాజీ చైర్పర్సన్ సుష్మ మహేందర్ రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు అభివృద్ధి చెందాలంటే సరైన సర్పంచిని ఎన్నికల్లో ఎన్నుకోవాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సహకారంతో శంషాబాద్ మండలంలోని అన్ని గ్రామాలను అభివృద్ధి పథంలో తీసుకువెళ్లడం జరిగిందన్నారు. గ్రామాల్లో సిసి రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ తాగునీటి సమస్య లేకుండా కృషి చేశామన్నారు గ్రామాల్లో మిగిలి




ఉన్న అభివృద్ధి పనులు పూర్తి కావాలంటే కాంగ్రెస్ పార్టీ మద్దతు తెలిపిన సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. మదనపల్లి పాత తండా సర్పంచ్ అభ్యర్థిగా ఎన్నికల్లో నిలబడ్డ నీలం మోహన్ నాయక్ గతంలో శంషాబాద్ మండల వైస్ ఎంపీపీగా చేసిన అనుభవం కూడా ఉందని అన్నారు. ఇప్పుడు సర్పంచ్ ఎన్నికల్లో బరిలో కూడా నిలిచి ఉందన్నారు. గ్రామం అభివృద్ధి చేసుకోవాలంటే బ్యాట్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మెన్ దవణాకర్ గౌడ్, మదనపల్లి పాత తాండ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, నాయకులు మోహన్ నాయక్, శ్రీకాంత్ గౌడ్, లాల్ సింగ్, జీవన్, సక్రి, పిక్లీ, కవిత, జమ్మూ, మారు, చందర్, గణేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ గా గెలిపిస్తే సేవకుడిగా పని చేస్తా

**కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు**
**నాగిరెడ్డి గూడ సర్పంచ్ అభ్యర్థి కేసరి పద్మ సంజీవరెడ్డి**

**మొయినాబాద్ డిసెంబర్ 07 ( ప్రజా జ్యోతి)** సర్పంచ్ గా గెలిపిస్తే పాలకుడిగా కాదు సేవకుడిగా పనిచేస్తానని నాగిరెడ్డి గూడ సర్పంచ్ అభ్యర్థి కేసరి పద్మ సంజీవరెడ్డి అన్నారు, గ్రామాన్ని అభివృద్ధి చేయడానికి రాజకీయంలో వచ్చానని, ఒకసారి అవకాశం ఇస్తే నాగిరెడ్డి గూడ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని తెలిపారు, ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలను ప్రజలందరికీ అందే విధంగా పోరాడుతానని తెలిపారు, గ్రామ ప్రజలంతా కత్తెర గుర్తుకు ఓటేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని నాగిరెడ్డి గూడ ప్రజలను కేసరి పద్మ సంజీవరెడ్డి కోరారు,



# ఎన్నికల నియమావళిపై అభ్యర్థులకు అవగాహన

**తలకొండపల్లి డిసెంబరు07 (ప్రజాజ్యోతి):** ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు రోజువారీ ఖర్చులను తప్పనిసరిగా ఆడిట్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల నియమ,నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సర్పంచ్ అభ్యర్థులు రూ. 1లక్ష 50వేలు లోపు అలాగే వార్డు సభ్యులు రూ. 30వేల రూపాయల లోపే ఎన్నికల ఖర్చు చేయవలసి ఉంటుందని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీనివాస్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్నికల రోజువారీ ఖర్చుల వివరాలను తప్పనిసరిగా ఆడిటర్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘించి ఎక్కువ మొత్తంలో డబ్బులను ఖర్చు చేసినట్లయితే వారిపై ఎన్నికల నియమావళి కింది కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ ఎన్.శ్రీనివాస్,చుక్కాపూర్ సెక్రటరీ చంద్రశేఖర్ ఆయా గ్రామాల సెక్రటరీలు సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యుల అభ్యర్థులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# ఆర్టీసీ బస్సు ఢీకొని యువకుడు మృతి

**బోయినపల్లి డిసెంబర్ 7 (ప్రజా జ్యోతి):** బాలానగర్‌కు చెందిన గురుజా భరత్ సింహరాజు (41) ఆర్టీసీ బస్సు ఢీకొట్టి మృతి చెందిన ఘటన బోయినపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లో చోటుచేసుకుంది. ఈ విషయాన్ని ఎస్ఐ శివశంకర్ వివరించారు. మృతుడు బల్కంపేట ఎల్లమ్మ ఆలయం సమీపంలోని పూజా దుకాణంలో పనిచేస్తూ ఉండేవాడు. ఎప్పటిలాగే ఈ నెల 6వ తేదీ ఉదయం పనికి వెళ్లిన భరత్ సాయంత్రం ఇంటికి తిరిగి రాలేదు. రాత్రి సమయంలో టీఎస్09జడ్0109 నంబర్ గల ఆర్టీసీ బస్సు బోయినపల్లిలోని ఎయిర్‌ఫోర్స్ పోలీస్ హెడ్‌క్వార్టర్స్ పక్కన అతడిని ఢీకొట్టింది. ప్రభావంతో భరత్ తలకు, శరీరంలోని అనేక భాగాలకు తీవ్ర గాయాలు అయ్యాయి. సంఘటనా స్థలంలో ఉన్న ప్రయాణీకులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వగా, పోలీసులు కూడా అక్కడికి చేరుకొని గాయపడిన భరత్‌ను గాంధీ ఆసుపత్రికి తరలించారు. అయితే, అక్కడ వైద్యులు పరీక్షించి అతను అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడి తల్లి కస్తూరి గిరిజ ఫిర్యాదు మేరకు, తన కొడుకు మరణానికి కారణమైన బస్సు డ్రైవర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరడంతో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శివశంకర్ తెలిపారు.

# ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలి

**- బోటి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిక్షపతి**



**రాజేంద్రనగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** ఉంగరం గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని బోటి గూడ గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిక్షపతి కోరారు.
సర్పంచ్ ఎన్నికల్లో ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం బోటిగూడ గ్రామంలో స్థానిక నాయకులు యువకులతో కలిసి ఇంటింటికి తిరుగుతూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను గ్రామ సర్పంచ్ అభ్యర్థి బిక్షపతి కోరారు.
ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మండలంలో బోటి గూడ గ్రామ పంచాయతీ కొత్తగా ఏర్పడ్డ గ్రామపంచాయతీ అని, గతంలో రామంజపూర్ గ్రామపంచాయతీలో ఉండేదని ఇప్పుడు ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిందన్నారు. గ్రామ అభివృద్ధి చేసుకోవడానికి సర్పంచ్ ఎన్నికలు మంచి అవకాశం అని గ్రామ అభివృద్ధి చేసే వారికి ప్రజలందరూ ఓటు వేయాలన్నారు. గతంలో కూడా గ్రామ అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే తో పాటు స్థానిక నాయకులను కలిసి గ్రామంలో ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశానని, ఇప్పుడు సర్పంచి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం తనకు వచ్చిందని దానిలో భాగంగానే ఎన్నికల్లో నిలవడం జరిగిందన్నారు. ఇతరులు చెప్పే మాటలు నమ్మి మోసపోవద్దని అన్నారు. గ్రామంలోని ప్రతి ఒక్కరు ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. గ్రామంలోని యువకులు మహిళలు ప్రతి ఒక్కరి మద్దతు తనకు పుష్కలంగా ఉందని, వారి మద్దతుతో సర్పంచిగా గెలవడం ఖాయం అన్నారు.

## జన్నారం బహదూర్ పల్లి ఇందిరమ్మ కాలనీలో బికేఆర్ ఫౌండేషన్ ఉచిత వైద్య శిబిరం.



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** బీకేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ బహదూర్‌పల్లి ఇందిరామ కాలనీ లో 11వ ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడింది. సీఎంఆర్ హాస్పిటల్ వైద్య బృందంతో కలిసి జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు. పేద, మధ్యతరగతి కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందించడమే లక్ష్యమని ఆయన తెలిపారు. ముందస్తు ఆరోగ్య పరీక్షల ప్రాముఖ్యతను వివరించిన ఆయన, ప్రజలు ఇలాంటి శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం మెడికవర్ వైద్య బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్ సాధు యాదవ్ మాజీ సర్పంచ్ కావలి గణేష్ పరశురాం గౌడ్ ధర్మారెడ్డి రాంబాబు గౌడ్ గోపాల్ రెడ్డి చారి పలువురు స్థానిక నాయకులు మరియు కాలనీ ప్రజలు పాల్గొన్నారు

## డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదయాలను మతసామరస్యానికి ప్రతీకగా అభివృద్ధి పరుస్తాం: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్




**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి దుండిగల్ డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో నూతనంగా నిర్మించిన మస్జిద్ – ఈ – మెహబాబ ఎన్నిస బేగం % డ% మెహబూబా అక్తారి మస్జిద్ ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ...డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల సముదాయాలలో అన్నీ వర్గాల ప్రజల మనోభావాలను గౌరవిస్తూ మతసామరస్యానికి ప్రతీకగా ప్రార్థన మందిరాలను నిర్మించుకునేలా స్థలాన్ని కేటాయింపచేస్తూ అభివృద్ధి పరుస్తామన్నారు. అనంతరం మస్జిద్ లో ప్రారంభోత్సవ ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు శంభీపూర్ కృష్ణ, జక్కుల కృష్ణా యాదవ్, సాయి యాదవ్, పాక్స్ డైరెక్టర్ వెంకటేష్, కమిటీ సభ్యులు మహమ్మద్ నయ్యర్ సాబ్, ఎండీ. రాహత్ అలీ, షేక్ గౌస్, మహమ్మద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి: బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** దుండిగల్ మున్సిపాలిటీ పరిధి ఎంఎల్ఆర్ఐటీ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో నేషనల్ ఎగ్ కో–ఆర్డినేషన్ కమిటీ (నెక్) ఆధ్వర్యంలో నిర్వహించిన జర్నలిస్ట్ ప్రీమియర్ లీగ్ (జేపీఎల్) క్రికెట్ టోర్నమెంట్ ను సిద్దిపేట శాసనసభ్యులు హరీష్ రావు తో కలిసి బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ , ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ప్రారంబించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పౌష్టికాహారం సమృద్ధిగా ఉన్న చౌకైన ఆహారం గుడ్డు అని, ఆరోగ్యవంతమైన జీవితానికి ప్రతీఒక్కరూ రోజు కోడి గ్రుడ్డు తప్పక తినాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మదన్ పల్లిని ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తా

### బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి -మదనపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థి లతా ఆంజనేయులు గౌడ్

**రాజేంద్రనగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** మదన్ పల్లి గ్రామాన్ని మండలంలోనే ఆదర్శ గ్రామంగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి పడాల లత ఆంజనేయులు గౌడ్ అన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం మదన్ పల్లి గ్రామంలో బ్యాట్ గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ సర్పంచ్ అభ్యర్థి పడాల లత ఆంజనేయులు గౌడ్ ఓటర్లను ఇంటింటికి తిరుగుతూ అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో ఉప సర్పంచ్ గా చేసిన అనుభవం ఉందని దాన్ని దృష్టిలో ఉంచుకొని గ్రామానికి కావలసిన అభివృద్ధి చేయడానికి తాను అహర్నిశలు కృషి చేస్తానన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, విద్యుత్ దీపాలు, తాగునీటి సమస్య లేకుండా నూతన పైప్ లైన్లను వేసి గ్రామములో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలవకుండా త్వరితగతిన పూర్తి చేసే విధంగా కృషి చేస్తానన్నారు. గ్రామంలోని ప్రతి అర్హులైన పేదవారికి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇల్లు మంజూరు చేసేలా చూస్తానన్నారు. ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ కష్టం వచ్చినా వారికి



వెన్నుదండగా ఉండి గ్రామ అభివృద్ధి కొరకు కృషి చేస్తానన్నారు. గ్రామంలో ఉన్న మహిళలు, యువకులు, పెద్దలు అంతా మద్దతు పుష్కలంగా ఉందని సర్పంచిగా గెలవడం ఖాయం అన్నారు. ప్రతి ఒక్కరు బ్యాట్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు శంకర్, వెంకటేష్, రాజు, తర్వినాయక్, హరేందర్, లాల్ సింగ్, శివ, బద్రు, అనిల్, రేఖ్య, కమల్ సింగ్, దేశ నాయక్, దీప్లా నాయక్, లులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా తెలంగాణ అభివృద్ధి

### -భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించిన - బీసీ సంక్షేమ శాఖ రవాణ శాఖ మంత్రి పొన్నపొన్నం ప్రభాకర్





**మహేశ్వరం,డిసెంబర్ 07,, (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్రం ప్రపంచ దేశాలతో పోటీ పడే విదంగా అభివృద్ధి చేస్తున్నమని బీసీ సంక్షేమ శాఖ మరియు రవాణ శాఖ మంత్రి పొన్న పొన్నం ప్రభాకర అన్నారు. ఆదివారం భారత్ ఫ్యూచర్ సిటీ లో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశిలించారు. ఈ సందర్భ%శీ%గ డిజిటల్ టెన్నెల్, సెషన్ హాల్, లను పరిశీలించిన మంత్రి, ఎక్కడ ఎలాంటి ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు త్వరగా పూర్తి చేయాలని అధికారులకు మంత్రి సూచన చేసారు. అనంతరం అక్కడే కనువిందు చేస్తున్న ఆర్టీసీ లో మొదటి తరం ఆర్టీసీ బస్సు అయినటువంటి అల్బైన్ నుండి ఎలక్ట్రిక్ బస్సు వరకు ఆర్టీసీ అభివృద్ధి అని ప్రదర్శనగా ఉంచిన ఆర్టీసీ బస్సులను మంత్రి



ఆసక్తిగా తిలకించారు. గ్లోబల్ సమ్మిట్ ద్వారా హైదరాబాద్ బ్రాండ్ పెరుగుతుందని, ప్రపంచ దేశాలు హైదరాబాద్ వైపు చూస్తున్నాయన్న మంత్రి పొన్నం ప్రభాకర్ తేలిపారు. మంత్రి వెంట ఆర్ అండ్ బి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వికాస్ రాజ్, రావణ శాఖ అధికారులు పాల్గొన్నారు

# గతంలో చేసిన అభివృద్ధిని చూసి ఆదరించండి

### ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించండి శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి బుర్కుంట సతీష్

**రాజేంద్రనగర్, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి)** గతంలో జరిగిన అభివృద్ధిని చూసి సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని శంషాబాద్ మండలం మాజీ జడ్పిటిసి బూర్కుంట సతీష్ అన్నారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం నర్కుడ గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి బూర్కుంట స్వాతి సతీష్ కు ఎన్నికల అధికారులు కేటాయించిన ఫుట్బాల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరుతూ గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గతంలో తాను సర్పంచిగా, జెడ్పిటిసి గా పదవులు చేసిన సమయంలో గ్రామంలో ఎంతో అభివృద్ధి చేశానన్నారు గ్రామంలో 24 గంటలు పాటు కరెంటు ఉండేలా సౌకర్యాన్ని కల్పించడం జరిగిందని, గ్రామంలో సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ, వీధి దీపాలు, తాగునీటి సమస్య లేకుండా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. గ్రామంలోని నిరుపేదలకు వందలాది మందికి ప్రభుత్వం తరపున ఇంటి స్థలాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఈ సర్పంచ్ ఎన్నికల్లో తన భార్య బుర్కుంట స్వాతి నిలబడడం జరిగిందని తనకు కేటాయించిన ఫుట్బాల్ గుర్తుపై ప్రతి



ఒక్కరు ఓటు వేసి గెలిపిస్తే గ్రామంలోని ప్రతి పేదవారికి అండగా ఉంటారన్నారు. పెళ్లయిన ప్రతి పేదవారికి పుస్తెమెట్టలతో పాటు ఆర్థిక సాయం చేస్తానని, అనుకోకుండా అమృత పడ్డ కుటుంబానికి అంత్యక్రియల ఖర్చులు కూడా తానే భరిస్తానని, ఉచితంగా ఫిల్టర్ వాటర్ అందిస్తానని, ప్రభుత్వం నుంచి ఏ సంక్షేమ పథకం వచ్చినా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ప్రతి ఒక్కరూ ఫుట్బాల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

# ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామాలను గ్రామపంచాయతీలుగా చేయాలి

- ముఖ్యమంత్రి చెప్పిన మాట ప్రకారం రింగ్ రోడ్ లోపల వరకే జిహెచ్ఎంసిలో విలీనం చేయాలి
- మంఖల్ హర్షగూడ ఇమామ్ గూడా కొంగరకలాన్ గ్రామాలను గ్రామపంచాయతీలుగా చేయాలి
- గ్రామపంచాయతీలో ఏర్పాటు చేయకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం
- మంఖల్ హర్షగూడ ఇమామ్ గూడా కొంగరకలాన్ గ్రామాలను ఫ్యూచర్ సిటీలో కలపాలి
- బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్



**మహేశ్వరం, డిసెంబర్ 06, (ప్రజా జ్యోతి)** ఇటీవల తెలంగాణ ప్రభుత్వం తుక్కుగూడ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో విలీనం చేయడం పట్ల బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మణికొండ నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీడియా ముందు మాట్లాడుతూ ఔటర్ రింగ్ రోడ్డు లోపల ఉన్న గ్రామాలను మున్సిపాలిటీలను జిహెచ్ఎంసి లో విలీనం చేస్తున్నామని ప్రకటించారు. కానీ జిహెచ్ఎంసి ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామాలను జిహెచ్ఎంసి లో ఎలా విలీనం చేస్తారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామాలు మంఖల్, జెన్నాయి గూడ, హర్షగూడ ఇమామ్ గూడా కొంగరకలాన్ ఫ్యూచర్ సిటీలో కలుపుతూ వాటిని గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఔటర్ రింగ్ రోడ్డు బయట ఉన్న గ్రామాలను అర్బన్ డెవలప్మెంట్ చేస్తా అని చెప్పిన ముఖ్యమంత్రి ఇప్పుడు మాట తప్పి జిహెచ్ఎంసి లో ఎలా విలీనం చేస్తారని ఆయన ప్రశ్నించారు. గ్రామాల అభివృద్ధి చెందుతున్న తరుణంలో గ్రామాలను మున్సిపాలిటీలో కలిపి ఇప్పుడు జిహెచ్ఎంసి లో కలుపుతున్నారు. ఇప్పుడు ఆ గ్రామాలు ఇంకా అభివృద్ధి నోచుకోలేదు ఆ గ్రామాలను జిహెచ్ఎంసి లో కలిపి అభివృద్ధికి దూరం చేయాలని ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆయన ఆరోపించారు. గ్రామాల అభివృద్ధి చెందడం ప్రభుత్వానికి ఇష్టం లేదా అని ఆయన ప్రశ్నించారు. ఆనాడు మాత్మ గాంధీ గ్రామాలు దేశానికి వెన్నుముక్క అని గ్రామాలను అభివృద్ధి చేయకుండా మున్సిపాలిటీలో చేసి ఇప్పుడు జిహెచ్ఎంసి లో విలీనం చేసి ప్రజల అభివృద్ధి గాలికి వదిలేయాలని ఈ ప్రభుత్వం ఆలోచిస్తుందా అని ఆయన ప్రశ్నించారు. తుక్కుగూడ మున్సిపల్ ఒక్క ఐదు సంవత్సరాలు మున్సిపాలిటీగా పరిపాలన చేయడం జరిగింది. ఇంకా అభివృద్ధికి నోచుకోని మున్సిపాలిటీ అప్పుడే జిహెచ్ఎంసిల విలీనం చేసి అభివృద్ధికి ఆమడ దూరంల ప్రభుత్వం ఆలోచనగా ఉన్నట్టు తెలుస్తుంది. ప్రభుత్వ అభివృద్ధి చేయాలనుకుంటే జిహెచ్ఎంసి విలీనం చేయకుండా మున్సిపాలిటీల ద్వారా అధిక నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేయడం సాధ్యమవుతుంది మరి ఎందుకు జిహెచ్ఎంసి లో విలీనం చేస్తున్నారని అనే ప్రశ్నించారు. ఔటర్ బయట ఉన్న గ్రామాలను కచ్చితంగా గ్రామపంచాయతీలుగా గుర్తించాలని లేనిపక్షంలో గ్రామ ప్రజలందరూ ఏకమై ఆందోళన చేయడం జరుగుతుందని ఆయ న అన్నారు. మాకు జిహెచ్ఎంసి వద్దు గ్రామపంచాయతీ ముద్దు అని వెంటనే మా గ్రామాలను గ్రామపంచాయతీలో ప్రకటించాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. జిహెచ్ఎంసిలో విలీనం చేయడం వల్ల గ్రామ ప్రజలకు తెలియక సమస్యలు ఉన్నప్పుడు ఎవరిని సంప్రదించాలో తెలియక పన్నుల భారం పెరిగి సామాన్య ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఔటర్ బయట ఉన్న గ్రామాలను తక్షణమే ఫ్యూచర్ సిటీలో కలుపుతూ గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి ప్రజల అభివృద్ధికి గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో ఔటర్ బయట ఉన్న గ్రామాలు గ్రామ ప్రజలు పార్టీలకు అతీతంగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన అన్నారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలి

- మైలార్దేవుపల్లి కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి
మైలార్దేవుపల్లి దుర్గ నగర్లో ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ
పాల్గొన్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 007 (ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని మైలార్దేవుపల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.



ఆదివారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ దుర్గా నగర్ కాలనీలో మన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప మహా పడి పూజ మరియు అన్న ప్రసాదం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి స్వామి వారి ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొని, అయ్యప్ప స్వామి వేద మంత్రోచరణలతో స్వామి వారి నామ సమరణతో అంగరంగ వైభవంగా మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అయ్యప్పస్వామి చల్లని ఆశీస్సులు దీవెనలతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పడి పంటలతో జీవితాంతం ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు యాదవ్, మన్మోహన్ రెడ్డి, యాదగిరి గురుస్వామి, రాజు గురుస్వామి, శ్రవణ్ గురు స్వామి, గణేష్ గురు స్వామి, లల్లు గురుస్వామి, రావుల భాస్కర్, శేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, శంకర్ రెడ్డి, రాఖి, లడ్డు స్వామి, ప్రణయ్, విశాల్, విజయ్, శ్రీకాంత్, డివిజన్ పరిధిలోని సన్నిధానం స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## గల్లంతైన గ్యారెంటీలు - నెరవేరని హామీలకు రెండు ఏండ్లు

### మండిపడ్డ హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి




**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 07 (ప్రజాజ్యోతి)** అవినీతి కాంగ్రెస్ వైఫల్యాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఇంద్ర పార్క్ ధర్నా చౌక్ వద్ద నిర్వహించిన మహా ధర్నా కార్యక్రమంలో హయత్ నగర్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారెంటీలు అన్నీ ఇప్పటికీ కాగితాల పైనే ఉన్నాయి. ప్రజలకు చూపించిన కలలన్నీ మోసపూరిత ప్రచారమే అని ఇప్పుడు ప్రతి కుటుంబం అనుభవిస్తోంది. అభివృద్ధి చేస్తామని చెప్పిన ఈ ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల బారిన పడేసింది, ప్రజలను వరుస సమస్యల్లోకి నెట్టేసింది. రైతులకు చెయ్యాల్సిన మద్దతు లేదునేతలకు మాత్రం లాభాలు పెరుగుతున్నాయి. యువతకు ఉద్యోగాలు లేవు పేదలకు వాగ్దానం చేసిన పథకాలన్నీ నిలిచిపోయాయి. ఇది ప్రజల ఆకాంక్షలను దోచుకునే పాలన తప్ప మరేమీ కాదు. ఈ అవినీతి, అప్రజాస్వామిక విధానాలు, నెరవేరని గ్యారెంటీలపై రాష్ట్రప్రజలకు గళం వినిపించడానికిమా రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు నేతృత్వంలో జరుగుతున్న ఈ మహా ధర్నాలో పాల్గొనడం నా బాధ్యతగా భావిస్తున్నాను. ప్రజల కోసం పని చేసే శక్తి, అభివృద్ధిని తీసుకురాగల పార్టీ ఇచ్చిన మాట నిలబెట్టేదిభారతీయ జనతా పార్టీ మాత్రమే. ప్రజలు మళ్లీ నిజమైన నాయకత్వం వైపు చూస్తున్నారని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి భాస్కర్, డివిజన్ అధ్యక్షుడు గంగని శ్రీనివాస్, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి పారందా మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## కనుల పండువగా అయ్యప్ప స్వామి మహా పడి పూజ మహోత్సవం. పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** పటాన్ చెరువు నియోజకవర్గం గడ్డపోతారం మున్సిపాలిటీ పరిధి గడ్డపోతారంలో బాశెట్టిగారి వేణు , ప్రదీప్ మరియు అయ్యప్ప స్వాములు వారు ఏర్పాటు చేసుకున్న అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజా కార్యక్రమంలో పాల్గొనటం ఆనందంగా ఉందన్నారు, ప్రతి ఒక్కరు రోజు ఎంతో బిజీగా జీవనం కొనసాగిస్తున్నారు దానితో పాటు కొంత ఆధ్యాత్మికతకు కూడా సమయం కేటాయిస్తే అందరూ భక్తి శ్రద్ధలతో పాటు సుఖ సంతోషంగా ఉండవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ పులిగిల్ల ప్రకాష్ చారి, మాజీ యంపిపి రవీంద్ర గౌడ్, ఉపసర్పంచ్ పెంటేష్, తాజా మాజీ కౌన్సిలర్ కొర్ర శంకర్ నాయక్, 27వ వార్డు ప్రెసిడెంట్ కొర్ర అమర్ సింగ్, నాయకులు అనిల్ కుమార్, శ్రీనివాస్, శ్రీధర్, బాలకృష్ణ, శ్రీశైలం యాదవ్, కొడకంచి నందు, కొడకంచి అర్జున్, కొడకంచి సాయి, బశెట్టిగారి చందు, బశెట్టిగారి కార్తీక్, మరియు స్థానిక నాయకులు, అయ్యప్ప స్వాములు, కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తా

## మరోసారి సుబాన్ పూర్ సర్పంచ్ గా మీ ముందుకు వస్తున్న గెలిపించండి

## సుబాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుత్తి పాండు

**మహేశ్వరం, డిసెంబర్ 07, (ప్రజా జ్యోతి)** ప్రజలకు అండగా ఉంటూ గ్రామ అభివృద్దే లక్ష్యంగా పని చేస్తానని సుబాన్ పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గుత్తి పాండు అన్నారు. ఆశీర్వదించి సర్పంచ్ గా గెలిపిస్తే గ్రామపంచాయతీని అన్ని విధాల అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి గుత్తి పాండు అన్నారు. ఈ సందర్భం గా గుత్తి పాండు మాట్లాడుతూ ఒక్క అవకాశం ఇవ్వండి మీ ఇంటి బిడ్డగా ఉంటూ గ్రామాన్ని అభివృద్ధి చేస్తూ ప్రజలందరికీ సేవ చేస్తానని ఆయన అన్నారు. ప్రజల సహకారంతో గ్రామాన్ని అభివృద్ధి చేశాడని, మిగిలిన పెండింగ్ సమస్యలను పరిష్కారం చేస్తానని అన్నారు. యువత, గ్రామస్తుల సహకారంతో గ్రామంలో మౌలిక వసతుల కోసం కృషి చేస్తానని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారం చేస్తాను ప్రజల కష్టాలు నా కష్టంగా భావించి సమస్యల పరిష్కారానికి నా వంతు కృషి చేస్తానని గుత్తి పాండు అన్నారు.

# గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## - పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి





**చేవెళ్ల డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని గ్రామ అభివృద్ధి ధ్యేయం అని పామెన గ్రామ మాజీ సర్పంచ్ ధవల్గారి గోపాల్ రెడ్డి అన్నారు. ఆదివారం గ్రామంలో చాలా రోజులుగా సమస్యగా ఉన్న దారి సమస్యను గోపాల్ రెడ్డి పరిష్కరించారు. రత్నయ్య ఇంటి నుంచి మొదలుకొని నర్సింలు ఇంటి వం-కు మధ్యలో దారి సమస్య క్లియర్ అయింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో ఏ సమస్య ఉన్న పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామ అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తానన్నారు. ఇప్పటివరకు గ్రామంలో అనేక సమస్యలను పరిష్కరించానన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య డ్రైనేజీ సమస్య, వీధిలైట్లు మట్టి రోడ్డు సిసి రోడ్డు మొదలైన సమస్యలను పరిష్కరించి గ్రామ ప్రజలకు గోపాల్ రెడ్డి ఎల్లప్పుడూ అండగా నిలిచారు.

# డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ లో వ్యక్తి మరణం

**మొయినాబాద్ :డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి )** వ్యక్తి మరణించిన సంఘటన మొయినాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసు కుంది, మొయినాబాద్ మునిసిపాలిటీలోని యెన్కెపల్లి గ్రామ రెవెన్యూ గల డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ లో హైదరాబాద్ గాంధీనగర్, రామంతపూర్ చెందిన రచ నరేష్ అతని తండ్రి రాజ ప్రదీప్ వెంకట నరసయ్య వయసు 62 సంవత్సరాలు, తను సెక్యూరిటీ ఉద్యోగం చేస్తూ జీవనం సాగిస్తున్నారు, సెక్యూరిటీ గార్డ్ గా 4 సంవత్సరాలుగా ఐడియల్ ఉప్పల్ రామంతపూర్ వద్ద ఉన్న ఫూజియన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్, ఇండికో హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్ సెక్యూరిటీ గార్డ్ గా పనిచేస్తున్నారు, శనివారం సాయంత్రం అతని తండ్రి కంపెనీ సిబ్బందితో కలిసి ట్రిప్ కోసం యెన్కెపల్లి గ్రామంలో ఉన్న డ్రీమ్ వ్యాలీ రిసార్ట్ కు వచ్చారు, మరుసటి రోజు ఉదయం 8:30 గంటలకు అతని తండ్రి పడుకున్న దగ్గరే స్రువ కోల్పోయి నోటిలో నుండి నురుగు వస్తున్నట్లు గమనించారు, వెంటనే వారు అతని చికిత్స కోసం కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లగా, అక్కడ డ్యూటీ డాక్టర్ పరిశీలించి, అతను అప్పటికే మరణించినట్లు డ్యూటీ డాక్టర్ తెలిపారు, మొయినాబాద్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశారు, మొయినాబాద్ పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు,

# సర్పంచ్, వార్డు అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి

## -రెబల్స్ ఉపసంహరించుకోవాలి లేకుంటే చర్యలు తప్పవు
## - పార్టీ కోసం త్యాగం చేసిన వారికి పదవులు ఇస్తాం
## - మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 07,(ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ తరపున నిలిపిన సర్పంచ్ అభ్యర్థుల విజయం కోసం ఖచ్చితంగా ప్రతీ ఒక్కరూ పని చేయాలని మహేశ్వరం నియోజకవర్గం పార్టీ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సర్పంచ్, వార్డుల అభ్యర్థుల విజయా వకాశలపై ఆయన నివాసంలో పార్టీ ముఖ్యలతో కలిసి సమీక్ష నిర్వహించారు. మహేశ్వరం, కందుకూరు మండల నాయకులు సహా బూత్ కమిటీ, గ్రామ కమిటీలు, ఇందిరమ్మ కమిటీలు, దేవాలయ కమిటీలు, అన్ని అనుబంధ విభాగాల నాయకులు, నాయకురాళ్లు తమ ఊర్లో, బూత్ లో లీడ్ వచ్చే విధంగా కృషి చేయాలని %ఖూ=% సూచించారు. సర్పంచ్, వార్డు మెంబర్లకు వ్యతిరేకంగా ఎవరూ నామినేషన్ వేసినా ఉపసంహరించుకుని పార్టీ తరపున నిలిపిన అభ్యర్థులకు ప్రచారం చేయాలని లక్ష్మారెడ్డి కోరారు. లేకుంటే ఉపేక్షించబోమని చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గెలుపు గుర్రాలను ఎంపిక చేశాం మీ సేవలను గుర్తిస్తాం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ జెండాలు మోసిన సీనియర్లు, కార్యకర్తలకు నామినేటెడ్ పదవులు, ఇతర ఉన్నత స్థానాల్లో అవకాశాలు కల్పిస్తామని కిచ్చెన్న హామీ ఇచ్చారు. మండల, గ్రామ కమిటీల నిర్ణయం



మేరకే గెలుపు గుర్రాలను బరిలో ఉంచామని చెప్పారు. అందువల్ల పార్టీ ఆదేశాలను అందరూ పాటించాలని లక్ష్మారెడ్డి కోరారు.

# కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు మంజూరు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 7(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 డివిజన్ జీడిమెట్ల పరిధిలోని వుడ్స్ ఎంక్లేవ్ కాలనీ లో సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో కాలనీ వాసులు తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి. ఇంచార్జి మంత్రివర్యులు శ్రీధర్ బాబు స్పెషల్ ఫండ్స్ ద్వారా సిసి రోడ్డు మంజూరు చేయించిన లినియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కాలనీ పరిధిలోని శివ ఆలయ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రవణ్ కుమార్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, కాలనీ అధ్యక్షులు శివరామకృష్ణ, శ్రీహరి రెడ్డి, బిక్షపతి గౌడ్. అనంత రామ్ రెడ్డి. పాండురంగారావు. రాజేందర్ రెడ్డి, శివ మరియు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళికి కట్టుబడి ఖర్చు చేయాలి



**తలకొండపల్లి డిసెంబరు07 (ప్రజాజ్యోతి):** ఎన్నికల నియమావళి ప్రకారం నిర్దేశించిన నియమాలను పాటిస్తూ సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులు రోజువారీ ఖర్చులను తప్పనిసరిగా ఆడిట్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీనివాస్ తెలిపారు. ఆదివారం మండల కేంద్రంలోని రైతు వేదికలో సర్పంచ్,వార్డు సభ్యుల అభ్యర్థులకు ఎన్నికల నియమ,నిబంధనలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో సర్పంచ్ అభ్యర్థులు రూ. 1లక్ష 50వేలు లోపు అలాగే వార్డు సభ్యులు రూ. 30వేల రూపాయల లోపే ఎన్నికల ఖర్చు చేయవలసి ఉంటుందని అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అధికారి కే.శ్రీనివాస్ పేర్కొన్నారు. అభ్యర్థులు ఎన్నికల రోజువారీ ఖర్చుల వివరాలను తప్పనిసరిగా ఆడిటర్ అధికారి వద్ద నమోదు చేసుకోవాలని వారు తెలిపారు. ఎన్నికల నియామవళిని ఉల్లంఘించి ఎక్కువ మొత్తంలో డబ్బులను ఖర్చు చేసినట్లయితే వారిపై ఎన్నికల నియమావళి కింది కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్ డెంట్ ఎన్.శ్రీనివాస్,చుక్కాపూర్ సెక్రటరీ చంద్రశేఖర్ ఆయా గ్రామాల సెక్రటరీలు సర్పంచ్ అభ్యర్థులు,వార్డు సభ్యుల అభ్యర్థులు మండల పరిషత్ సిబ్బంది తదితరులు ఉన్నారు.



# ఉప్పుగడ్డ తండా సర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన రాజు నాయక్

**-నేనావత్ రాజు నాయక్ ని అభినందించి శుభాకాంక్షలు తెలిపిన**
**- మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి**
**- టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 07,(ప్రజా జ్యోతి)**రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రం ఉప్పుగడ్డ తండా కరామ సర్పంచ్ గా కాంగ్రెస్ పార్టీ నాయకుడు నేనావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రాజు నాయక్ మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి,దేప భాస్కర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. మహేశ్వరం మండలం, ఉప్పుగడ్డ తండా గ్రామ సంర్పంచ్‌గా నేనావత్ రాజు నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ మెంబర్ దేప భాస్కర్ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తండాలో సర్పంచ్‌తో పాటు ఆరు వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి! తండాలోని గ్రామస్తుల ఐక్యతకు ఇది నిదర్శనం అన్నారు. సర్పంచ్ అభ్యర్థి నేనావత్ రాజు నాయక్ పీజీ వరకు చదువుకున్న విద్యావంతులు. ఆయన గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తారన్న విశ్వాసంతో గ్రామస్తులు ఏకగ్రీవం చేశారని అన్నారు. వార్డు సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనవారు 1వ వార్డు: కేతావత్ మోహన్, 2వ వార్డు: కేతావత్ సాలి, 3వ వార్డు: బాధవాత్ పరమేశ్ నాయక్, 4వ వార్డు: వరాత్యవత్ సరిత, 5వ వార్డు: పాల్యావత్ విజయ, 6వ వార్డు: నేనావత్ రవీందర్ నాయక్, ఈ కార్యక్రమంలో ఆదివాసి కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బంచిలాల్ నాయక్, రాజ్ కుమార్ నాయక్, శ్రీను నాయక్, రవి నాయక్, మున్నా నాయక్, భరత్, సురేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓగిపూర్ సర్పంచ్ గా గెలిపించండి

**-గ్రామాన్ని అన్నివిధాల అభివృద్ధి చేస్తా**
**-సర్పంచ్ అభ్యర్థి ప్రసన్న గారి ఎల్లప్ప**



**తాండూరు డిసెంబర్ 7 ప్రజా జ్యోతి :-** ఓగిపూర్ గ్రామ ప్రజలందరూ ఏకమై తనను గ్రామ సర్పంచ్ గా ఎన్నుకుంటే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి చూపిస్తానని సర్పంచ్ అభ్యర్థి ప్రసన్న గారి ఎల్లప్ప స్థానిక ఓటర్లను అభ్యర్థించారు. ఆదివారం రోజు పలువు రు మహిళలు యువకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఎన్నికల అధికారులు కేటాయించిన ఉంగరం గుర్తుకు మీ అందరి అమూల్యమైన ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట నిలబెట్టుకోవడం తోపాటు ప్రజలకు అందుబా టులో ఉంటూ అభివృద్ధి పనులపై ప్రత్యేక దృష్టి పెడతానని చెప్పారు. గ్రామ ప్రజల జీవనశైలి తనకు తెలుసని దీనికి మీ అందరికి ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన అందరికీ అందే విధంగా ఒక సేవకుడిగా పని చేస్తానని చెప్పారు. రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో ఉంగరం గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళలు సుజాత, ఎం భాగ్యమ్మ, జెట్టి శివకుమార్, మాల దశరథ్, వెంకటేష్,మ్యాథరి శాంతప్ప పలువురు మహిళలు, యువకులు ఉన్నారు.

# రేపటి నుంచి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్

**-రెండ్రోజుల సదస్సుకు దేశ, విదేశీ ప్రతినిధులు రాక**
**.-సమ్మిట్ లో ప్రత్యేక ఆకర్షణగా తెలంగాణ తల్లి విగ్రహం**
**-పాస్ లు లేని వారు ఫ్యూచర్ సిటీకి రావొద్దు విజ్ఞప్తి**
**-తర్వాత అందరికీ ఆహ్వానం భారీ వేడుకకు సహకరించాలి**
**-మహేశ్వరం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి**




**మహేశ్వరం, డిసెంబర్ 07, (ప్రజా జ్యోతి)** దాదాపు 44 దేశాలు, భారతీయ అత్యున్నత సంస్థలకు చెందిన వ్యాపార దిగ్గజాలు, వివిధ రంగాల్లో ప్రముఖులు, నేతలు "తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్"కు రానున్నారని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కందుకూరు మండలం ఫ్యూచర్ సిటీలో ప్రపంచ స్థాయి సంస్థలన్నీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయని తెలిపారు. విపక్షాలు- అందరూ సహకరించాలని లక్ష్మారెడ్డి అన్నారు. అంతర్జాతీయ సదస్సుకు వివిధ రంగాల ప్రముఖులు, వ్యాపారవేత్తలు, నేతలు వస్తున్నారని ఏర్పాట్లు, కట్టుదిట్టమైన చర్యలు తెలంగాణ ప్రభుత్వం- సీఎం రేవంత్ రెడ్డి తీసుకుంటున్నారని తెలిపారు. భద్రత దృష్ట్యా- మన మహేశ్వరం నియోజకవర్గం నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా ఉండి పాస్ లు లేకుంటే ఎట్టి పరిస్థితుల్లో గ్లోబల్ సమ్మిట్ కు రావొద్దని మరోసారి కిచ్చెన్నగారు విజ్ఞప్తి చేశారు. ఫ్యూచర్ సిటీ నిర్మాణం, సదస్సు వల్ల మన మహేశ్వరం, కందుకూరు మండలాల పేరు ప్రతిష్టలు ప్రపంచస్థాయికి వెళ్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు. భూములు అమ్ముకోవద్దని కిచ్చెన్న విజ్ఞప్తిఫ్యూచర్ సిటీ %-% గ్లోబల్ సమ్మిట్ వల్ల భూముల ధరలు విపరీతంగా పెరుగుతాయని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. కోకాపేటను మించి రేట్లు భవిష్యత్ లో పెరుగుతాయని కందుకూరు, మహేశ్వరం మండల అన్నదాతలకు విజ్ఞప్తి చేశారు. మన ఆత్మగౌరవాన్ని పెంచే సదస్సుకు ఎలాంటి ఆటంకాలు కలిగించవద్దని సదస్సు తర్వాత అందరినీ ఆహ్వానిస్తామని తెలిపారు. తెలంగాణ అస్థిత్వం తెలంగాణ తల్లి విగ్రహాన్ని సమ్మిట్ లో ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు.

# వికారాబాద్ జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి ప్రజల ఆదరణ పెరిగింది

**-అభ్యర్థుల గెలుపుకోసం కృషి ముమ్మరం**
**-జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు డా. మెతుకు ఆనంద్**



**వికారాబాద్ ప్రతినిధి డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** వికారాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ పలు మండలాల్లో పార్టీ కార్యక్రమాలను వేగవంతం చేస్తూ, పార్టీ అభ్యర్థుల గెలుపుకోసం ప్రజల్లో ప్రచారం ముమ్మరం చేస్తున్నారు. బంట్వారం నాయకులతో సమావేశంలో పాల్గొన్న డాక్టర్ ఆనంద్, గ్రామంలో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి దుర్గంచెరువు మల్లేశంని భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులను కోరారు. స్థానిక సమస్యల పరిష్కారం, అభివృద్ధి కార్యక్రమాల కొనసాగింపుకు బీఆర్ఎస్ అభ్యర్థి విజయం కీలకమని ఆయన హైలైట్ చేశారు. అదేవిధంగా, మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ఉపసర్పంచ్ బషీర్, నాయ కులు షోకత్, ముజిబ్ అలీ, పెద్దోళ్ళ శేఖర్, ఎర్రలగుల అంబయ్య, గోపాల్, అజరామ్, బాబా, పెద్దోళ్ళ ప్రభు సహా యాభై మంది కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ చేరికలతో గ్రామంలో బీఆర్ఎస్ బలం మరింత పెరిగిందని డాక్టర్ ఆనంద్ తెలిపారు. గ్రామాల్లో బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను సర్పంచ్‌లుగా గెలిపిం చుకోవాలని పిలుపునిచ్చారు. అలాగే మర్పల్లి నాయకులతో జరిగిన మరో సమావేశంలో, ఆ మండలానికి చెందిన బీఆర్ఎస్ అభ్యర్థి మధుకర్ మరియు పట్లూర్ అభ్యర్థి సునీల్ గెలుపు కోసం కట్టుదిట్టమైన ప్రచారం చేయాలని ఆయన నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థికి అరుదైన గౌరవం...

**-సేంద్రీయ వ్యవసాయంలో రైతు రత్న బిరుదు అందుకున్న కమ్మరి శివరామకృష్ణ చారి**

**పరిగి, డిసెంబర్ 07 (ప్రజా జ్యోతి):** కమ్మరి శివరామకృష్ణ చారి వ్యవసాయంలో పోస్ట్ గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన తరువాత ప్రకృతి వ్యవసాయ విధానాలపై పరిశోధన చేస్తూ దీర్ఘాఆయుష్ అనే సంస్థను ప్రారంభించారు. ప్రకృతి వ్యవసాయం లో వృక్షాయుర్వేద%శీ%, కృషి పరాశరము ఆధారిత వ్యవసాయపద్ధతులపై సేంద్రీయ ద్రావణాల పై దీర్ఘాఆయుష్ పరిశోధన జరుపుతోంది. లవీటితో పాటుగా గో ఆధారిత ఉత్పత్తులు, కలకృతులపై పరిశోధన చేస్తూ, శిక్షణ కూడా ఇస్తుంది. దీర్ఘాఆయుష్ సేంద్రీయ వ్యవసాయ సేవలను గుర్తిస్తూ జాతీయ గ్రామీణ అభివృద్ధి సంస్థలో శిక్షణ కేంద్రం కూడా లభించింది. దీర్ఘాఆయుష్ రైతులకు, యువతకు అలాగే గ్రామీణ మహిళలకు సేంద్రీయవ్యవసాయం తోపాటు పంచగవ్య ఉత్పత్తులపై శిక్షణ ఇస్తుంది. గ్రామీణ వనరులను ఉపయోగించి వ్యవసాయం మరియు ఉత్పత్తులు చేయడం పర్యావరణ హితమైన వ్యవసాయ పద్దతులను ప్రోత్సహించడం దీర్ఘాఆయుష్ లక్ష్యం. ఈ సేవలను గుర్తిస్తూ ఆసియన్ పిజిపిఆర్ సొసైటీ తోపాటు తెలంగాణ వ్యవసాయ ఉద్యోగుల సంఘం హైదరాబాద్ లోని కన్హా శాంతి వనంలో నిర్వహించిన మహా కిసాన్ మేళ లో డిసెంబర్ - 3 న శివరామకృష్ణ ప్రకృతి వ్యవసాయ పరిశోధన కు గాను రైతు రత్న పురస్కారం తెలంగాణ వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు చేతుల మీదుగా అందచేయడం జరిగింది. రైతు రత్న బిరుదు అందుకున్న శివరామకృష్ణ చారిని పాఠశాల ప్రబంధ కారిని సభ్యులు అలాగే ప్రధాన ఆచార్యులు కె. మల్లేష్ అభినందించారు.



## పత్తిని ప్లాస్టిక్ సంచుల్లో తీసుకురావద్దు

### రైతులకు సూచించిన జిల్లా మార్కెటింగ్ అధికారి



**వికారాబాద్ ప్రతినిధి, డిసెంబర్ 07(ప్రజా జ్యోతి):** రైతులు ప్లాస్టిక్ సంచులలో పత్తిని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని వికారా బాద్ జిల్లా మార్కెటింగ్ అధికారి సారంగపాణి ఒక ప్రకటనలో తెలిపారు. కాటన్కా ర్పోరేషన్ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా రైతులు పత్తిని కొనుగోలు కేంద్రాలకు ప్లాస్టిక్ సంచుల్లో కాకుండా లూస్‌గా (విడిగా) మాత్రమే తీసుకురావాలని సూచిం చారు. ప్లాస్టిక్ సంచుల్లో పత్తి తీసుకు రావడం వలన పత్తి నాణ్యత తగ్గి, కనీస మద్దతు ధర లభించకపోవచ్చని ఆయ న పేర్కొన్నారు. రైతులు పత్తిని లూస్‌గా తీసుకువస్తే మెరుగైన ధరను పొందగలరని చెప్పారు.

## బంట్వారం గ్రామ అభివృద్దే నా లక్ష్యం

### సర్పంచ్ అభ్యర్థి జడల అనంతి



**బంట్వారం, (ప్రజాజ్యోతి) :** బంట్వారం గ్రామ పంచాయతీ అభివృద్ధి తమ లక్ష్యం అని సర్పంచ్ అభ్యర్థి జడల అనంతి అన్నారు. ఆదివారం గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,,, ఎన్ని ప్రభుత్వాలు మారినా మన గ్రామం అభివృద్ధి కాలేదని ఈనెల 14న జరగబోయే పోలింగ్లో ఒకటో నెంబర్ సీరియల్ ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను కోరారు. నన్ను గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా చేస్తానని గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్య రోడ్ల సమస్యను లేకుండా గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని అన్నారు, ఉంగరం గుర్తు పై మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నారాయణ గెలుపు ఖాయం

### -బి ఆర్ ఎస్ పార్టీ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 7 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం ఓగిపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ పార్టీ బలపరిచిన మ్యాతరి నారాయణ ను గెలుపును ఎవరు ఆపలేరని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి గుర్తు చేశారు. ఆది వారం రోజు సర్పంచ్ అభ్యర్థి నారాయణను గెలిపించాలని గ్రామంలోని ఓటర్లను అభ్యర్థి స్తూ ప్రచార కార్యక్రమాన్ని కొనసాగించారు. ఎన్నికల అధికారులు కేటాయించిన కత్తెర గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గ్రామ సర్పంచ్ గా గెలిపించాలని కోరారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నిలబెట్టే విధంగా ప్రణాళిక సిద్ధం చేశామని చెప్పారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ పథకాలు కూడ ప్రజలకు అందించే విధంగా అన్నివేళలా అందుబాటులో ఉంటామని గుర్తు చేశారు. గ్రామ ప్రజల మద్దతు మాకుంది అని నమ్మకం విశ్వాసం మాలో కలిగిందని చెప్పారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో మీ అందరూ కూడా ఓటు హక్కును వినియోగించుకోవడంతోపాటు కత్తెర గుర్తును మర్చిపోదని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు యువకులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# గామీణ ప్రజలకు ఉచితంగా ఖరీదైన వైద్యం

### -ఎకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో విజయవంతమైన వైద్య శిబిరం

### -వైద్య శిభిరాన్ని ప్రారంభించిన ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ నిర్వాహకుడు వి.భాగయ్య








**తాండూరు డిసెంబర్ 7 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ శివారులో కొనసాగుతున్న ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ప్రాంగణంలో హైదరాబాద్ కు చెందిన కేర్ హాస్పిటల్స్, వి ఎస్ పి, పిసిఐ అకాడమీ, ఈజీవీఫ్ సంయుక్తంగా నిర్వహించిన సమగ్ర ఉచిత హృదయ ఆరోగ్య శిబిరాన్ని మునిందర్ రెడ్డి నేత్రుత్వం విజయవంతంగా పూర్తి చేశారు. ఇట్టి వైద్య ఏకలవ్య గ్రామీణ వికాస్ ఫౌండేషన్ వ్యవస్థాపక నిర్వాహకులు బాలయ్య వైద్య బృందంతో కలిసి ప్రారంభించారు. ఇట్టి ఉచిత వైద్య శిబిరానికి వివిధ గ్రామాలకు చెందిన అనేక మంది ప్రజలు పాల్గొని ఉచిత వైద్య సేవలు పొందారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రజకు ఖరీదైన వైద్య సేవలు అందుబాటులో లేని కారణంగా ఎంతోమంది ఇబ్బందులకు గురవుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రజలల్లోని పెద్దలు, పిల్లలకులకు మెరుగైన వైద్య సేవలు అందించడమె లక్ష్యంగా హృదయ ఆరోగ్య వైద్య బృందం ఉచిత వైద్య సేవలందిస్తుందన్నారు. ఇలాంటి వైద్య శిబిరాలు అనేక ప్రాంతాలలో విజయవంతంగా పూర్తి చేశామని చెప్పారు. గ్రామీణ ప్రజలకు అత్యవసరమైన హృదయ వైద్య బృందం అందించే వైద్య సేవలతో పాటు పలు వైద్య బృందాలు చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో ప్రముఖ వైద్య నిపుణులు బెంగాల్ మెడికల్ యూనివర్శిటీ, మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ భబతోష్ బిస్వాస్, డైరెక్టర్, హెడ్ ఆఫ్ క్లినికల్ కార్డియాలజీ, కేర్ హాస్పిటల్ గ్రూప్ ప్రముఖ వైద్యులు డాక్టర్ వి. సూర్య ప్రసాద్ రావు, అపోలో హాస్పిటల్స్ నిర్వాహకులు,చీఫ్ సీటీవీఎస్ సర్జన్,డాక్టర్ ఏ.జి.కే. గోఖలే, ప్రముఖ సీనియర్ కన్సల్టెంట్, పీడియాట్రిక్ కార్డియాలజీ డాక్టర్ ప్రశాంత్, ప్రకాశ్ రావు పాటిల్, పలువురు వైద్య బృందం,ఇతర సిబ్బంది వైద్య శిబిరంలో ఉచిత సేవలను అందించారని చెప్పారు. రోగులకు ఈసీజీ, 2డి ఎకో,జి ఆర్ బి ఎస్, లిపిడ్ ప్రొఫైల్ టెస్ట్, రక్తపోటు పరీక్ష, కార్డియాలజీ లచే ఉచితంగా వైద్య సేవలు అందించారని చెప్పారు. సాధారణంగా ఒక్కొక్కరికి సుమారు రూ 5 వేల రూపాయలు ఖర్చయ్యే ఈ సేవలను పూర్తిగా ఉచితంగా అందించడం జరిగిందని వైద్య శిబిరం నిర్వాహకుడు మునీందర్ రెడ్డి వివరించారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి ప్రజాహిత కార్యక్రమాలను కొనసాగించేందుకు సంస్థ ప్రతిజ్ఞ చేసిందని చెప్పారు. ఈ వైద్య శిబిరంలో పలువురు వైద్యం వైద్య బృందం, కేర్ ఆస్పత్రి హాస్పిటల్ కి చెందిన పలువురు వాలంటీర్లు పాల్గొన్నారు.

# గ్రామ అభివృద్ధి కోసమే సర్పంచ్ అభ్యర్థిగా మీ ముందుకొచ్చాను



### -మీ అందరి సహకారంతో సర్పంచ్ గా గెలిపించండి

### -గ్రామ ప్రజలకు సేవకుడిగా పని చేస్తా

### -అల్లాపూర్ సర్పంచ్ అభ్యర్థి వడ్డె చెన్నప్ప

**తాండూరు డిసెంబర్ 7 ప్రజా జ్యోతి :-**తాండూరు మండలం అల్లాపూర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గా తనను గెలిపిస్తే గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని సర్పంచ్ అభ్యర్థి వడ్డె చెన్నప్ప స్థానిక ఓటర్లను కోరారు. ఆదివారం రోజు గ్రామ పెద్దలు, మహిళలు యువకులతో కలిసి ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గ్రామానికి చెందిన వడ్డే చెన్నప్ప ఓ సాధారణమైన వ్యక్తిగా అందరికీ ఆప్తుడిగా మన ముందుకు వచ్చాడని చెప్పారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయతీ ఎన్నికలలో బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరారు. ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం ప్రత్యేక దృష్టి పెడతారని చెప్పారు. అనంతరం సర్పంచ్ అభ్యర్థి చెన్నప్ప మాట్లాడుతూ గ్రామ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఒక సేవకుడిగా గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు. అంతే కాకుండా ప్రభుత్వం ద్వారా వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని కూడ అర్హులైన ప్రజలకు అందే విధంగా తన వంతుగా ముందుండి పని చేస్తానని చెప్పారు. గ్రామంలో అన్ని వర్గాలను కలుపుకొని ఒక ప్రణాళిక బద్ధంగా రాజకీయాలకు అతీతంగా గ్రామ అభివృద్ధి కోసమే పని చేస్తానన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో తనకు కేటాయించిన బ్యాట్ గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అయన కోరారు. ఈ కార్యక్రమంలో పలు వార్డులకు చెందిన అభ్యర్థులు రాగని జ్యోతి, శామప్ప, వెంకట ప్ప,లాలు, సఫియా,కమల మ్మ, లలిత, కే శ్రీనివాస్, పలువురు నాయకులు,మహి ళలు,యువకులు పాల్గొన్నారు.

